


# కరపత్రం

SINCE 2014

శుక్రవారం మార్చి 14 2025 | సంపుటి :0 | సంచిక : 151 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు: 4

# కేసీఆర్ గవర్నర్ ప్రసంగానికి కాదు..

# చర్చకు రావాలి



**కేసీఆర్ వ్యవహార శైలిని ప్రజలు గమనిస్తున్నారు బీఆర్ఎస్ పాలనలో ఒక్క పాలసీని తేలే కాంగ్రెస్ పాలనలో చేసినన్నీ పాలసీలు ఎవరూ చేయలే : సీఎం రేవంత్‌రెడ్డి**

మాజీ సీఎం కేసీఆర్ చర్చకు రాకుండా గవర్నర్ ప్రసంగానికి వస్తే ఏం లాభమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఒకవేళ చర్చకు వస్తే వారే చేసిన తప్పులేంటే వివరించే అవకాశం ఉంటుందని.. తద్వారా ప్రజలకు తెలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. చర్చకు రాకుండా గవర్నర్ ప్రసంగానికి వస్తే అర్థం ఏంటని ప్రశ్నించారు. కేసీఆర్ వ్యవహార శైలిని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని చెప్పుకొచ్చారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి 2లో

## ఎవరి ట్రాప్‌లోనూ పడను: తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి

గాంధీ కుటుంబంతో తనకు మంచి అనుబంధముందని.. ఫొటోలు దిగి చూపించుకోవాల్సిన అవసరం లేదని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

దిల్లీ: గాంధీ కుటుంబంతో తనకు మంచి అనుబంధముందని.. ఫొటోలు దిగి చూపించుకోవాల్సిన అవసరం లేదని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తానెవరో తెలియకుండానే పీసీసీ అధ్యక్షుడు, సీఎం పదవులకు ఎంపిక చేస్తారా? అని ప్రశ్నించారు. ఎవరి ట్రాప్‌లోనూ తాను పడనన్నారు. విదేశాంగ మంత్రి జైశంకర్‌ను కలిసేందుకు దిల్లీ చేరుకున్న సందర్భంగా సీఎం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడారు. ప్రతిపక్ష నేత కేసీఆర్ గవర్నర్ ప్రసంగానికి రావడం కాదని.. అసెంబ్లీలో చర్చకు హాజరుకావాలన్నారు. డీలిమిటేషన్.. లిమిటేషన్ ఫర్ సౌత్ అని సీఎం వ్యాఖ్యానించారు. రాష్ట్రానికి రావాల్సిన వాటిపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పట్టించుకోవడం లేదన్నారు. 2లో



## మార్చి 15 నుంచి ఒంటిపూట బడులు.. తెలంగాణ విద్యాశాఖ ప్రకటన

తెలంగాణలో మార్చి 15 నుంచి ఒంటిపూట బడులు ప్రారంభం కానున్నాయి. 2లో

## తెలంగాణలో ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నిక ఏకగ్రీవం



2లో

## ఉరిశిక్ష వేసేటప్పుడు కూడా అవకాశం ఇస్తారు సర్.. సభలో హరీశ్‌రావు



2లో




**ఏకపక్షంగా సస్పెండ్ చేశారు.. తగిన మూల్యం చెల్లించుకుంటారు: కేటీఆర్**

జగదీశ్‌రెడ్డిని ఉద్దేశపూర్వకంగా సభ నుంచి సస్పెండ్ చేశారని మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. 2లో

# తెలంగాణ అసెంబ్లీ నుంచి జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్



## జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్‌పై అసెంబ్లీలో ఉద్రిక్తత

- తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్‌కుమార్ భారాస ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డిని బడ్జెట్ సమావేశాల వరకు సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు.
- మంత్రి సీతక్క, జగదీశ్‌రెడ్డి సభ్యత్వం రద్దు చేయాలని శాసనసభలో ప్రతిపాదించారు.
- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శాసన వ్యవస్థను అవమానించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.
- జగదీశ్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యల విషయాన్ని ఎథిక్స్ కమిటీకి పంపాలని సూచన.

2లో

## జగదీశ్‌రెడ్డి వ్యాఖ్యలపై దుమారం. క్షమాపణ చెప్పాల్సిందేనన్న శ్రీధర్‌బాబు



తెలంగాణ అసెంబ్లీలో స్పీకర్ ప్రసాద్‌కుమార్‌ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదం.

"ఈ సభ అందరిదీ, స్పీకర్‌గా మీరు పెద్ద మనిషిగా కూర్చున్నారు, కానీ ఇది మీ సొంతం కాదు" అని జగదీశ్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

సభా సంప్రదాయాలకు విరుద్ధంగా మాట్లాడారని స్పీకర్ అభ్యంతరం వ్యక్తం చేశారు.



# రంగు... సహజంగా!

రేపు హోలీ... రంగులతో పండగ చేసుకోడానికి సిద్ధమవుతున్నారా? కొంచెం ఆగండి... కృత్రిమ వర్ణాలతో వచ్చే సమస్యలేంటి అవి కళ్లలో పడితే తక్షణం ఏం చేయాలి?ఇంట్లో సహజ రంగులు ఎలా తయారు చేసుకోవాలి?.. తెలుసుకోండి...

రేపు హోలీ... రంగులతో పండగ చేసుకోడానికి సిద్ధమవుతున్నారా? కొంచెం ఆగండి... కృత్రిమ వర్ణాలతో వచ్చే సమస్యలేంటి?అవి కళ్లలో పడితే తక్షణం ఏం చేయాలి?ఇంట్లో సహజ రంగులు ఎలా తయారు చేసుకోవాలి?.. తెలుసుకోండి...

పండగ ఉత్సాహాన్ని ఇవ్వాలి... సంతోషాన్ని మిగల్చాలి. సంబరం పేరుతో మనల్ని మనమే ఇబ్బందుల్లోకి నెట్టుకోకూడదు. రేపు హోలీ. రంగులు చల్లుకోవడం సరదానే. కానీ మార్కెట్‌లో దొరుకుతున్న కృత్రిమ వర్ణాలు సమస్య కాకుండా జాగ్రత్త పడాలి. వాటి వల్ల ఎలాంటి నష్టాలు వాటిల్లతాయో తెలుసుకోండి. తగిన జాగ్రత్తలు తీసుకుని 'రంగుల పండగ'ను ఆస్వాదించండి.

**ఇంట్లోనే.. వర్ణాలు!**

కాస్తంత ఓపిక ఉంటే చాలు ఇంట్లోనే సహజసిద్ధంగా రంగుల్ని తయారు చేసుకోవచ్చు. వాటిలోని ఔషధ గుణాలు చర్మానికి, శరీరానికి మేలు చేస్తాయి.

పసుపు: ఈ రంగు కావాలనుకుంటే నేరుగా ఇంట్లోని పసుపునే ఉపయోగించొచ్చు. కాస్త ముదురు రంగు కోసం పసుపులో కాస్తంత శెనగపిండి కలిపితే సరిపోతుంది. 2లో

# నియోజకవర్గాల పునర్విభజన అవసరమా?

భారత్‌కు ఇప్పుడు అవసరమైనది ఏమిటి? లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన. ఎంత మాత్రం కాదు. ప్రభుత్వమూ, ప్రజలు ఆలోచించాల్సిన విషయాలలో అది ఆఖరిది అవడం మంచిది. ఆ పునర్విభజన ప్రక్రియను మరో 30 సంవత్సరాల పాటు వాయిదా వేయాలని కోరుతూ తమిళనాడులో అఖిలపక్ష సమావేశం ఒక తీర్మానాన్ని ఆమోదించింది. కేవలం ఒక రాష్ట్రం లేదా ఒక ప్రాంత ప్రయోజనాలను కాపాడుకునే నిమిత్తం ఆమోదించిన తీర్మానం కాదు అది. జాతీయ సమైక్యతను మరింత పటిష్ఠం చేసేందుకు ఉద్దేశించిన తీర్మానమది. లోక్‌సభా సీట్ల పునః కేటాయింపును శాశ్వతంగా నిలిపివేయడమే భారత్ సమైక్యతను కాపాడుతుంది. దేశ సమైక్యతకు ఎదురయ్యే సవాళ్లనన్నిటినీ సమర్థంగా ఎదుర్కొనేందుకు పునర్విభజన నిలిపివేత దోహదం చేస్తుంది. భారత గణతంత్ర రాజ్య సంస్థాపనలో అంతర్ గర్భితంగా ఉన్న 'సమాఖ్య ఒప్పందం'ను గౌరవించేందుకు ఉత్తమ మార్గం లోక్‌సభా సీట్ల ప్రస్తుత కేటాయింపును ఎటువంటి మార్పు లేకుండా యథాతథంగా కొనసాగించడమేబీ రాజ్యాంగ నిర్మాతలు నిర్దేశించిన అధికార %–%భాగస్వామ్య ఒప్పందాన్ని అనుల్లంఘనీయమైనదిగా పరిగణించాలి. దానిపై పునరాలోచన ఎంతమాత్రం అవసరం లేదు. పునర్విభజనను వ్యతిరేకిస్తున్నవారు ఆ ప్రక్రియను శాశ్వతంగా నిలిపివేయాలని కోరడం లేదు. వారు ఒక పరిమిత, లోపభూయిష్ట వాదన చేస్తున్నారు. 'జనాభా నియంత్రణ'లో కొన్ని రాష్ట్రాల సంపూర్ణ విజయాలు, మరికొన్ని రాష్ట్రాల వైఫల్యాల ప్రాతిపదికన చేస్తున్న వాదన అది. రాజ్యాంగంలో అంతస్సూచితమైన, అయితే అనుల్లంఘనీయమైన 'సమాఖ్య ఒప్పందం' భావన భారతీయుల చర్చల్లో ప్రస్తావనకే రావడం లేదు. మన గణతంత్ర రాజ్యం ఏర్పాటై 75 సంవత్సరాలు గడచిన తరువాత ఇప్పుడు సమాఖ్య ఒప్పందం గురించి ఆలోచించడమెందుకు? సమస్యను స్పష్టంగా అర్థం చేసుకుందాం. వర్తమాన చర్చ, ప్రస్తుత వాదన నియోజకవర్గాల తాజా పునర్విభజనకు సంబంధించిన రెండు అంశాలలో ఒకదానికే పరిమితమయింది. నియమానుసారం పార్లమెంటరీ నియోజకవర్గాల సరిహద్దులను మార్చి వేయడంపై ఎవరికీ ఆక్షేపణ లేదు. ఒక రాష్ట్ర పరిధిలోని లోక్‌సభ, అసెంబ్లీ నియోజకవర్గాల సరిహద్దులను మార్చివేయడం లేదా అసెంబ్లీ స్థానాల సంఖ్యను పెంచడం సమాఖ్య సమతౌల్యతను ప్రభావితం చేయవు. అసలు సమస్యేమిటంటే వివిధ రాష్ట్రాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజనను చేపట్టడమే. యాభై సంవత్సరాల క్రితం రాష్ట్రాలకు కేటాయించే నియోజకవర్గాల సంఖ్యను నిర్ణయించారు. ఆ సంఖ్యను కొనసాగించాలా? లేక మార్చాలా? లేక ఎప్పటికీ యథాతథంగా కొనసాగించాలా? ఈ అంశాలపై నిశిత, నిష్పాక్షిక చర్చ జరగాలి.జనాభా గణన అనంతరం విధిగా జరిగే నియోజక వర్గాల పునర్విభజన 'ఒక వ్యక్తి, ఒక ఓటు, ఒకే విలువ' అన్న సూత్రం ప్రాతిపదికన జరగాలని రాజ్యాంగ నిబంధన పేర్కొంది. లోక్‌సభకు ఎన్నికయ్యే ప్రతి సభ్యుడు ప్రాతినిధ్యం వహించే ఓటర్ల సంఖ్య సమానంగా ఉండి తీరాలని 'ఒక వ్యక్తి, ఒక ఓటు, ఒకే విలువ' అనే ప్రజాస్వామిక సూత్రం నిర్దేశిస్తుంది. ఈ సూత్రం ఉల్లంఘనకు గురైతే పెద్ద నియోజకవర్గాలలోని ఓటు విలువ చిన్న నియోజకవర్గాలలోని ఓటు విలువ కంటే తక్కువగా ఉంటుంది. ఉదాహరణకు యూపీలో 32 లక్షల మంది ప్రజలకు లోక్‌సభలో ఒక ఎంపీ ఉండగా కేరళలో 18 లక్షల కంటే తక్కువ మందికి లోక్‌సభలో ఒక ఎంపీ ఉన్నాడు. దీనివల్ల కేరళలో ఒక ఓటరుకు, యూపీలోని ఒక ఓటర్ కంటే రెట్టింపు ప్రాధాన్యముంటుంది. మరింత స్పష్టంగా చెప్పాలంటే జనాభాకు, లోక్‌సభ సభ్యుల సంఖ్యకు గల నిష్పత్తి సాధ్యమైనంతవరకు అన్ని రాష్ట్రాలకు ఒకేవిధంగా ఉండాలి. మరి అలా ఉన్నదా? లేదు. కనుక ఈ అసంబద్ధతను తొలగించాల్సి ఉన్నది. అయితే చిన్న రాష్ట్రాల విషయంలో రాజ్యాంగం ప్రకారమే ఈ సూత్రం వర్తించదు. ఇందుకు రాజ్యాంగమే వెసులుబాటు కల్పించింది జనాభాలో తమ వాటా కంటే లోక్‌సభలో ఎక్కువమంది ప్రతినిధులను కలిగి ఉండే హక్కు చిన్న రాష్ట్రాలకు రాజ్యాంగం కల్పించింది. ఇటువంటి పరిస్థితులలో 'అసౌష్ఠవ సమాఖ్య విధానం' అమలులో ఉండేందుకు సమాఖ్యలోని వివిధ రాష్ట్రాలకు ప్రత్యేక రాజ్యాంగ విహిత రక్షణలు కల్పించారు.జనాభాకు, లోక్‌సభ సభ్యుల సంఖ్యకు గల నిష్పత్తి సాధ్యమైనంతవరకు అన్ని రాష్ట్రాలకు ఒకే విధంగా ఉండాలన్న నిబంధనకు (కొన్ని రాష్ట్రాల విషయంలో) ఇచ్చిన మినహాయింపును ఇప్పుడు ఒక సాధారణ సూత్రంగా పాటించాలి, రాజ్యాంగ నిర్మాతలు చూడలేకపోయిన, ఊహించలేకపోయిన పరిస్థితులను పరిగణనలోకి తీసుకుంటే ఆ 'సాధారణీకరణ' ఆవశ్యకత అర్థమవుతుంది. ఇదేమీ జనాభా నియంత్రణ విధాన సాఫల్య వైఫల్యాలకు సంబంధించినది కాదు. జననాల, మరణాల రేట్లు జనసంఖ్యా సంబంధి మార్పులకు అనుగుణంగా ఉంటాయి. ఆర్థికంగా అభివృద్ధి చెందిన రాష్ట్రాలు లేదా సామాజిక సమూహాలు జనాభా పెరుగుదల శీఘ్రగతిన నిలిచిపోవడం కద్దు. అదొక సహజ పరిణామం.భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన తరువాత జాతి జీవనంలో విభేదాలు, అనైక్యతలు తీవ్రమయ్యాయి. సాంస్కృతిక, ఆర్థిక, రాజకీయ రంగాలు మూడింటిలోనూ ఈ విపరిణామాలు చోటుచేసుకున్నాయి, సంలీనమవుతున్నాయి. ఈ పతన ప్రక్రియ గత మూడు దశాబ్దాలలో మరింత వేగవంతమయింది. ఈ నేపథ్యంలో తాజా నియోజకవర్గాల పునర్విభజన ద్వారా రాష్ట్రాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు లోక్‌సభ సీట్ల పునఃకేటాయింపు ఆ విభేదాలు, అనైక్యతలకు దోహదం చేసే మరొక ప్రమాదకర అంశమవుతుంది. ఇది జాతీయ సమైక్యతా స్ఫూర్తిని మరింతగా బలహీనపరుస్తుంది.

## ఉరిశిక్ష వేసేటప్పుడు కూడా అవకాశం ఇస్తారు సర్.. సభలో హరీశ్‌రావు

మొదటిపేజీ తరువాయి
హైదరాబాద్ : సూర్యాపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి సస్పెన్షన్‌పై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రంగా స్పందించారు. జగదీశ్ రెడ్డిని ఈ సెషన్ పూర్తయ్యే వరకు సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రకటించగానే.. హరీశ్‌రావు తన గళాన్ని విప్పారు. ఉరిశిక్ష వేసేటప్పుడు కూడా చివరిసారిగా మాట్లాడేందుకు అవకాశం ఇస్తారు సర్.. మీరు ప్రధాన ప్రతిపక్షానికి మీరు మైక్ ఇవ్వరా సర్ అని హరీశ్‌రావు ప్రశ్నించారు. సభలో మాట్లాడేందుకు మాకు ఎందుకు అవకాశం ఇవ్వరని హరీశ్‌రావు సభాపతిని ప్రశ్నించారు.

మంత్రులు వెకిలి నవ్వులు..

ఇక హరీశ్‌రావు స్పీకర్‌ను ప్రశ్నిస్తుండగానే.. బీజేపీఎల్పీ లీడర్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి తన ప్రసంగాన్ని ప్రారంభించారు. ఇక కాంగ్రెస్ సభ్యులు ముసిముసి నవ్వుతూ పైశాచిక ఆనందం పొందారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావుతో పాటు మరికొంత మంది ఎమ్మెల్యేలు వెకిలి నవ్వులు నవ్వుతూ పైశాచిక ఆనందం పొందారు.

కేసీఆర్ ఛాంబర్‌లో జగదీశ్ రెడ్డి..

స్పీకర్ నిర్ణయాన్ని నిరసిస్తూ.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సభ నుంచి బయటకు వచ్చారు. తమకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సభ నుంచి బయటకు వచ్చిన జగదీశ్ రెడ్డి కేసీఆర్ ఛాంబర్‌లో కూర్చున్నారు. అక్కడ్నుంచి కూడా వెళ్లిపోవాలని చీఫ్ మార్షల్ జగదీశ్ రెడ్డికి సూచించారు. సభ నుంచి మాత్రమే సస్పెండ్ చేశారని బీఆర్ఎస్ సభ్యులు చీఫ్ మార్షల్‌కు సూచించారు. ప్రతిపక్ష నేత ఛాంబర్‌లో కూర్చుంటే అభ్యంతరమేంటని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రశ్నించారు.

# కేసీఆర్ గవర్నర్ ప్రసంగానికి కాదు.. చర్చకు రావాలి

మొదటిపేజీ తరువాయి
బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో కేసీఆర్ ఒక్క పాలసీ తేలేదన్నారు. తెలంగాణలో తాను చేసినన్ని పాలసీలు ఎవ్వరూ చేయలేదని పేర్కొన్నారు. నిరుద్యోగాన్ని 8.8 నుంచి 6.1 శాతానికి తగ్గించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ అధికారం చేపట్టి నాటి నుంచి రూ.2.2 లక్షల కోట్ల పెట్టుబడులను తెలంగాణకి తెచ్చినట్లు వెల్లడించారు. పన్ను వసూళ్లలోనూ తెలంగాణ రాష్ట్రం ముందంజలో ఉందంటూ రేవంత్ తెలిపారు. రైతుల పొలాలు ఎండిపోతుంటే, టన్నెల్?లో ప్రాణాలు పోతుంటే, ప్రజలు కష్టాల్లో ఉంటే బీఆర్ఎస్ నేతలు డ్యాన్సులు వేస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గాంధీ కుటుంబంతో తనకు మంచి అనుబంధం ఉందని, ఫొటోలు దిగి చూపించాల్సిన అవసరం లేదంటూ సీఎం రేవంత్ అన్నారు. తానేవరూ తెలికుండానే పీసీసీ, ముఖ్యమంత్రిగా అవకాశం కల్పించారా? అంటూ ప్రతిపక్షాలను ప్రశ్నించారు. గాంధీ కుటుంబంతో తనకు విబేధాలు వచ్చే అవకాశమే లేదని తేల్చి చెప్పారు రేవంత్. తెలంగాణ సీఎంగా ఉన్నా కాబట్టే రాష్ట్రంలో తనను ప్రశ్నిస్తున్నారని, అలాగే కేంద్రమంత్రిగా కిషన్ రెడ్డి ఉన్నారు కాబట్టే ఆయన్నీ రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన అంశాలపై ప్రశ్నిస్తున్నారని అన్నారు. మిగతా రాష్ట్రాల కేంద్రమంత్రులు వారివారి రాష్ట్రాలకు కావాల్సినవన్నీ సాధించుకుంటున్నారని, కానీ కిషన్ రెడ్డి మాత్రం తెలంగాణకు రావాల్సిన ప్రాజెక్టులు, నిధుల గురించి పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. తాను ఆరు గ్యారెంటీలు అడగడం లేదని, తెలంగాణకు ప్రధాని ప్రకటించిన రీజనల్ రింగ్ రోడ్డు, మెట్రో, మూసీ, కేంద్ర ప్రాజెక్టులు మాత్రమే అడుగుతున్నట్లు చెప్పుకొచ్చారు. మెట్రోకి క్యాబినెట్ అనుమతి వస్తే పనులు ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు చెప్పుకొచ్చారు. హైదారాబాద్ గేమ్ ఛేంజర్ మెట్రో అంటూ రేవంత్ చెప్పుకొచ్చారు.

## మార్చి 15 నుంచి ఒంటిపూట బడులు.. తెలంగాణ విద్యాశాఖ ప్రకటన

మొదటిపేజీ తరువాయి
హైదరాబాద్: తెలంగాణలో మార్చి 15 నుంచి ఒంటిపూట బడులు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ యాజమాన్యంలో ఉన్న అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు మార్చి 15 నుంచి ఏప్రిల్ 23వ తేదీ వరకు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పనిచేస్తాయని పేర్కొంది. పిల్లలకు 12.30గంటలకు మధ్యాహ్న భోజనం అందించి ఇంటికి పంపనున్నారు.

పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు విద్యార్థుల్ని సన్నద్ధం చేసేందుకు ప్రత్యేక తరగతులు కొనసాగుతాయని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ స్పష్టం చేశారు. ఎస్ఎస్‌సీ పరీక్ష కేంద్రాలు ఉన్న పాఠశాలలు మాత్రం మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం 5గంటల వరకు పనిచేస్తాయని తెలిపారు. 2024- 25 విద్యా సంవత్సరంలో ఆఖరి రోజైన ఏప్రిల్ 23వ తేదీ వరకు ఒంటిపూట బడులు కొనసాగుతాయని పేర్కొన్నారు. ఈ ఆదేశాలను అన్ని మేనేజ్‌మెంట్లు అమలు చేసేలా పాఠశాల విద్యాశాఖ రీజినల్ జాయింట్ డైరెక్టర్‌లు, జిల్లా విద్యాశాఖ అధికారులు తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

# రంగు... సహజంగా!

మొదటిపేజీ తరువాయి
గులాబీ: ముదురు, లేత గులాబీ పూరేకులను బాగా ఎండబెట్టి మెత్తటి పొడిలా చేసుకుంటే ఆ



రంగు దొరికినట్లే.

కృత్రిమ రంగులతో సమస్యలు

కళ్ల వాపు, ఎర్రబారడం, దురదలు వచ్చే ప్రమాదం ఉంది. సున్నితమైన చర్మతత్వం ఉంటే మరింత ఇబ్బంది. నేరుగా కళ్లలో పడితే దృష్టిదోషాలు, మసకబారడం వంటి సమస్యలు వస్తాయి.

కొన్ని రకాల రంగుల్లో భారలోహ రేణువులుంటాయి. ఇవి కార్నియా మీద జరిపే రాపిడితో గీతలు పడటం, చూపు దెబ్బతినడం వంటి ప్రమాదాలున్నాయి.

కొన్ని రకాల రంగులతో శ్వాసకోశ సమస్యలు తలెత్తుతాయి.

లెడ్ వంటి భార లోహాలతో దీర్ఘకాలిక ప్రమాదాలున్నాయి. పిల్లలో ఎదుగుదల లోపాలు, నరాల వ్యాధులు, పునరుత్పత్తి సమస్యలు వచ్చే అవకాశాలు ఉన్నాయి.

ఇలా చేయండి...

సహజ, పర్యావరణహిత రంగుల్నే ఎంచుకోండి. అవీ పొడి రంగులైతే మంచిది.

కళ్లకు రక్షణనిచ్చే సన్‌గ్లాసులు, ప్రొటెక్టివ్ అద్దాలను ధరించండి.

తల మీద నుంచి రంగు పొడులు కళ్లల్లో పడకుండా టోపీ వాడండి.

కంట్లో పడితే...

కంగారుగా వెంటనే కళ్లను నులమవద్దు. కంటాక్ట్ లెన్సులు ఉంటే వెంటనే తీసేయాలి. లేకుంటే వాటికి కనుగుడ్డుకు మధ్య రంగులు ఉండిపోయి కంటికి నష్టం చేస్తాయి.

వెంటనే కనురెప్పలను తెరిచి పట్టుకుని మంచి నీటిని కంటిలోకి చల్లాలి. లేదా... అరచేతిలోకి నీళ్లను తీసుకుని తలను కొంచెం వంచి, కంటిని ఆ నీళ్లలో ఉంచాలి. నీటిలో కన్ను తెరిచి రెప్పలు వేస్తుండాలి. దాని వల్ల కంటిలో ఉండే రంగులు తొలగిపోతాయి.

కనుగుడ్డు మీద కోసుకున్నట్టుగా ఉందా అన్నది పరిశీలించాలి. అనుమానం వస్తే వెంటనే ఆసుపత్రికి తీసుకువెళ్లాలి.

రసాయన ప్రభావం ఎక్కువగా ఉందనిపిస్తే కళ్ల మీద నీటి ధార పడేలా పంపు లేదా షవర్ కింద పెట్టాలి. ఆ సమయంలో కళ్లను వీలైనంత వరకూ తెరిచి ఉంచాలి. మీ చేతులనూ శుభ్రంగా కడుక్కోవాలి.

రక్తం కారడం, బాగా నొప్పి, చీరుకున్నట్టు అనిపిస్తే అక్కడ యాంటిసెప్టిక్ మందులతో శుభ్రం చేయాలి. కంట్లో నలకలు వంటివి ఉన్నాయనిపిస్తే శుభ్రం చేయడానికి... గోళ్లు, కర్చీఫులు, టిష్యూ పేపర్లు వంటివి వాడొద్దు.

'ఐ లూబ్రికెంట్' డ్రాప్స్ ఉంటే కొన్ని చుక్కలు వేసుకోండి. దురద తగ్గుతుంది. రంగుల అవశేషాలున్నా తొలగిపోతాయి.

కన్ను ఎర్రబారడం, నీరు లేదా పుసి కారడం, దురద వంటివి ఉంటే నేత్ర వైద్యుణ్ని కలవండి. కంటి నుంచి రక్తం కారుతున్నా ఆసుపత్రికి వెళ్లండి.

హైదరాబాద్: తెలంగాణలో ఎమ్మెల్యే కోటాలో ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు జరిగిన ఎన్నిక ఏకగ్రీవమైంది. ఐదు స్థానాలకు 5 నామినేషన్లు మాత్రమే దాఖలు కావడంతో ఏకగ్రీవమైనట్టు ఎన్నికల అధికారి ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ నుంచి అద్దంకి దయాకర్, విజయశాంతి, శంకర్‌నాయక్, భారాస నుంచి దాసోజు శ్రవణ్, సీపీఐ నుంచి నెల్లికంటి సత్యం ఎన్నికయ్యారు. వీరు కాకుండా ఆరుగురు స్వతంత్ర అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్లు నిబంధనల మేరకు లేకపోవడంతో రిటర్నింగ్ అధికారి వాటిని తిరస్కరించారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు గురువారం సాయంత్రం 5గంటలకు ముగిసింది. దీంతో ఐదుగురు అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రిటర్నింగ్ అధికారి ప్రకటించారు.

## ఎవరి ట్రాప్‌లోనూ పడను: తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి
ఆయా అంశాలు సాధించుకురావాలనే ఆయన్ను ప్రశ్నిస్తున్నట్లు చెప్పారు.

తెలంగాణలో 'భారత్ సమ్మిట్' పేరిట ఓ కార్యక్రమం నిర్వహిస్తున్నామని సీఎం తెలిపారు. సుమారు 60 దేశాల నుంచి ప్రతినిధులను ఆహ్వానిస్తున్నామన్నారు. ఈ సమ్మిట్‌కు అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా తదితరులు హాజరయ్యే అవకాశముందని చెప్పారు. భారత్ సమ్మిట్‌కు కేంద్ర ప్రభుత్వం క్లియరెన్స్ ఇవ్వాల్సి ఉంటుందని.. ఆ విషయంపైనే విదేశాంగ మంత్రి జైశంకర్‌ను కలుస్తున్నట్లు సీఎం తెలిపారు. రాష్ట్రంలో 'మిస్ వరల్డ్' పోటీలు జరగనున్నాయని.. నెలరోజుల పాటు దీనికి సంబంధించిన కార్యక్రమాలు ఉంటాయన్నారు. దీనికోసం రెండు రోజుల్లో అధికారులతో కమిటీని ఏర్పాటు చేస్తామని చెప్పారు.

## జగదీశ్‌రెడ్డి వ్యాఖ్యలపై దుమారం. క్షమాపణ చెప్పాల్సిందేనన్న శ్రీధర్‌బాబు

మొదటిపేజీ తరువాయి
హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ లో భారాస ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై దుమారం రేగింది. స్పీకర్ ప్రసాద్‌కుమార్‌ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలకు ఆయన క్షమాపణ చెప్పాలని మంత్రి శ్రీధర్‌బాబు , కాంగ్రెస్ ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు.

తొలుత జగదీశ్‌రెడ్డి స్పీకర్‌ను ఉద్దేశించి మాట్లాడారు. "ఈ సభ అందరిదీ.. సభ్యులందరికీ సమాన అవకాశాలు ఉన్నాయి. మా అందరి తరపున పెద్ద మనిషిగా, స్పీకర్‌గా మీరు కూర్చున్నారు. ఈ సభ మీ సొంతం కాదు" అని వ్యాఖ్యానించారు. సభా సంప్రదాయాలకు విరుద్ధంగా జగదీశ్‌రెడ్డి మాట్లాడారని స్పీకర్ ఆక్షేపించారు.

### తెలంగాణ అసెంబ్లీ నుంచి జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్

జగదీశ్‌రెడ్డి వ్యాఖ్యలపై కాంగ్రెస్ సభ్యులు అభ్యంతరం తెలిపారు. స్పీకర్‌ను దూషించేలా ఆయన మాట్లాడారని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. జగదీశ్‌రెడ్డి మాట్లాడిన ప్రతి పదాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన అహంకారంతో మాట్లాడకుండా క్షమాపణ చెప్పాల్సిందేనన్నారు.

భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు మాట్లాడుతూ శ్రీధర్‌బాబు వ్యాఖ్యలపై అభ్యంతరం వ్యక్తం చేశారు. జగదీశ్‌రెడ్డి ఏం తప్పు మాట్లాడారని ప్రశ్నించారు. సభలో అందరికీ సమాన హక్కులు ఉన్నాయనడంలో తప్పులేదన్నారు. శాసనసభ అంటే కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వానికి సంబంధించినది కాదన్నారు.

# తెలంగాణ అసెంబ్లీ నుంచి జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్

మొదటిపేజీ తరువాయి
హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ నుంచి భారాస ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్టు స్పీకర్ ప్రకటించారు.అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ముగిసే వరకు సస్పెన్షన్ అమల్లో ఉంటుందని పేర్కొన్నారు. స్పీకర్ పట్ల వ్యాఖ్యలు చేసిన జగదీశ్‌రెడ్డి సభ్యత్వం రద్దు చేయాలని మంత్రి సీతక్క శాసనసభలో ప్రతిపాదించారు. శాసన వ్యవస్థను అవమానించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యల విషయాన్ని ఎథిక్స్ కమిటీకి పంపాలని సూచించారు. బడ్జెట్ సెషన్స్ ముగిసే వరకు జగదీశ్‌రెడ్డిపై సస్పెన్షన్ వేటు వేయాలని సభావ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు ప్రతిపాదించగా.. స్పీకర్ ఆమోదించారు. జగదీశ్‌రెడ్డి వెంటనే సభ నుంచి వెళ్లి పోవాలని స్పీకర్ ఆదేశించారు.జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్‌పై భారాస సభ్యులు నిరసనకు దిగారు. తమకు మాట్లాడే అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ ఛాంబర్‌లో కూర్చొన్న జగదీశ్‌రెడ్డి వద్దకు చీఫ్ మార్షల్ వచ్చి అసెంబ్లీ నుంచి వెళ్లిపోవాలని సూచించారు. సభ నుంచి మాత్రమే సస్పెండ్ చేశారని, ప్రతిపక్ష నేత ఛాంబర్‌లో కూర్చుంటే అభ్యంతరమేంటని భారాస ఎమ్మెల్యేలు ప్రశ్నించారు.ఏం జరిగిందంటే? గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా కాంగ్రెస్, భారాస సభ్యుల మధ్య వాగ్వాదం జరిగింది. ఈ క్రమంలో జగదీశ్‌రెడ్డి స్పీకర్‌ను ఉద్దేశించి మాట్లాడుతూ.. "ఈ సభ అందరిదీ.. సభ్యులందరికీ సమాన అవకాశాలు ఉన్నాయి. మా అందరి తరపున పెద్ద మనిషిగా, స్పీకర్‌గా మీరు కూర్చున్నారు. ఈ సభ మీ సొంతం కాదు" అని వ్యాఖ్యానించారు. సభా సంప్రదాయాలకు విరుద్ధంగా జగదీశ్‌రెడ్డి మాట్లాడారని స్పీకర్ ఆక్షేపించారు.

## ఏకపక్షంగా సస్పెండ్ చేశారు.. తగిన మూల్యం చెల్లించుకుంటారు: కేటీఆర్

మొదటిపేజీ తరువాయి
హైదరాబాద్: జగదీశ్‌రెడ్డిని ఉద్దేశపూర్వకంగా సభ నుంచి సస్పెండ్ చేశారని మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్ తర్వాత భారాస ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ..."స్పీకర్ పట్ల జగదీశ్‌రెడ్డి అగౌరవంగా మాట్లాడలేదు. అనని మాటను అన్నట్టుగా చిత్రీకరించారు. నిబంధనలకు విరుద్ధంగా సభలో ఏమీ మాట్లాడకపోయినా.. ఈ సమావేశాలు పూర్తయ్యే వరకు ఆయన్ను సస్పెండ్ చేయడం దారుణం.స్పీకర్ పట్ల ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదని, తాను చేసిన తప్పేంటని వివరణ అడిగే అవకాశం కూడా జగదీశ్‌రెడ్డికి ఇవ్వలేదు. స్పీకర్ బాధపడి ఉంటే విచారం వ్యక్తం చేయాలని, సభ సజావుగా జరిగేందుకు సహకరించాలని కేసీఆర్ ఆదేశించారు. ఇదే విషయాన్ని స్పీకర్, మంత్రి శ్రీధర్‌బాబుకు స్పష్టంగా చెప్పాం. అన్ని పార్టీల అభిప్రాయాలు తీసుకోవాలని కోరాం. అయినా, పట్టించుకోకుండా నియంతృత్వ పోకడలతో సభను 5 గంటలపాటు వాయిదా వేశారు.

# ప్రణయ్ హంతకుడికి ఉరి.. ఆరుగురికి యావజ్జీవ శిక్ష

మహేందర్ కూరపాటి,కరపత్రం ప్రతినిధి హైద్రాబాద్

అమృత ను ప్రేమించి పెళ్లి చేసుకున్న ప్రణయ్ మాజీ దళితుడు. మతం మారి క్రైస్తవుడిగా మారిన వాడు. ఏదేమైనా ప్రణయ్ హత్య అమానుషం.హత్య చెలాయించిన అమృత తండ్రి ఆత్మహత్య చేసుకుంటే, హత్య చేసిన వాడికి ఉరిశిక్ష పడింది. ఈ హత్యతో పరోక్ష సంబంధం ఉన్న మిగతా ఆరుగురికి యావజ్జీవ కారాగార శిక్ష పడింది. ఈ కేసు ఇక్కడితో ముగిసింది.

**కానీ అదే విధమైన ఇంకొక హత్య ఇప్పుడు చర్చలోనికి వచ్చింది.**

సరూరునగర్ లో నడిరోడ్డుపై పట్టపగలు నలుగురు చూస్తుండగా అసలు సిసలు దళితుడు నాగరాజును అత్యంత దారుణంగా చంపిన హంతకుల సంగతేమిటని ఇప్పుడు చాలామంది

ఈ విషయం పై చర్చిస్తున్నారు.నాగరాజు హంతకులకు ఉరిశిక్ష పడేట్టుగా ప్రాసిక్యూషన్ బలమయిన వాదనలు వినిపించగలదా? అని ప్రశ్నిస్తున్నారు.కోర్టులు ఉరిశిక్ష తీర్పు ఇవ్వగలవని అస్సలు నమ్మకం లేదని చాలామంది పెదవి విరుస్తున్నారు.ఈ అభిప్రాయం ఇప్పుడు తాజాగా సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నది.




### సరే...ప్రణయ్'ది "పరువుహత్య" అయితే...మరి నాగరాజుది ఏం హత్య ?

నిజానికి ప్రణయ్ మతం మారినవాడు...అతని హత్యను ఎస్సీ ఎస్టీ చట్టం కిందఎస్సీ ఎస్టీ కోర్టు విచారించడానికి లేదు.అదే నాగరాజు అసలు సిసలు దళితుడు...ఎస్సీ ఎస్టీ చట్టం కిందనే... కోర్టు విచారించాలి, అన్న అభిప్రాయాన్ని ఇప్పుడు అందరూ లేవనెత్తుతున్నారు.

ఇక నాగరాజుది ఒక్క "పరువు హత్య" మాత్రమే కాదు, "మతోన్మాద హత్య" కూడా.తమ ముస్లిం చెల్లి సయ్యిద్ ఆశ్రిన్ బేగంను దళితుడైన నాగరాజు పెళ్లిచేసుకోవడంతో తమ మతవిశ్వాసానికి భంగంతో పాటు తమ "పరువు" పోయిందని స్వంత అన్నదమ్ములే అతి కిరాతకంగా తమ చెల్లి ముందే చంపేసారు.మరి సయ్యిద్ ఆశ్రిన్ బేగం అన్నలకు ఈ కోర్టు "ఉరిశిక్ష" వేసే ధైర్యం చేయగలదా ? అన్న ప్రశ్నకు సమాధానం కోర్టులే ఇవ్వాల్సి ఉంది.

**ఇక మరోవైపు...**

ప్రణయ్ హత్య విషయంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో నానా యాగి చేసిన దళిత సంఘాలు,

మీడియా నాగరాజు విషయంలో ఉదాసీనంగా వ్యవహరించిన విషయం ఇప్పుడు మళ్ళీ తెర పైకి వస్తున్నది.

అదే నాగరాజు హత్య విషయంలో దళిత సంఘాలు నోరెందుకు విప్పలేదని వినిపిస్తున్న ప్రశ్న లోని హేతుబద్ధతకు జవాబు దొరకడం లేదు.నాగరాజు హంతకులు ముస్లింలు అవడంతో దళిత సంఘాలు భయపడ్డాయా? అని హైందవ శక్తి వ్యవస్థాపక అధ్యక్షుడు శేడింబి ప్రసాద్, సరూర్ నగర్ హిందూ జాగరణ సమితి కార్యదర్శి శ్రీ ఉమ్మడి శోభన్ ప్రశ్నించారు.

అదే ప్రణయ్ హత్యకు కారణమైన అమృత తండ్రి బాబాయ్, హంతకులు అగ్రవర్ణాలవడం తో సూడో దళిత సంఘాలు గొంతెత్తాయా అని అన్నారు.

ఇక అదే సమయంలో ఆదిలాబాద్ జిల్లాలో ఊరూరూ తిరుగుతూ పిన్నీసులు, దువ్వెనలు, పౌడర్లు అమ్ముకుని బతికే అమాయక పేద గిరిజన బిడ్డను ఇద్దరు జిహాదీ మానసిక రేపోస్టులు హత్య చేసి చంపితే కూడా ఇదే ఈ దళిత సంఘాలు కిమ్మనలేదని శోభన్ ప్రశ్నించారు.అమానుష హత్యలకు కూడా వర్గీకరణ ఉంటుందా? నేరం ఎవ్వరు చేసినా ఒకే రకమైన స్పందన ప్రదర్శించని వారి హేతుబద్ధతలో హిందూ వ్యతిరేక వైఖరి కారణమని శోభన్ అన్నారు.

## బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత జన్మదినం సందర్భంగా




**- విద్యార్థులకు ఎగ్జామ్స్ ప్యాడ్స్ పెన్నుల పంపిణీ**

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట మర్చి13**



కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో టిఆర్ఎస్ ఎమ్మెల్సీ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత జన్మదిన సందర్భంగా జమ్మికుంట పట్టణ బి ఆర్ ఎస్ వి విద్యార్థి విభాగం అధ్యక్షులు కొమ్ము నరేష్ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పెన్నులు పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ మలిదశఉద్యమంలో ఒక మహిళ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తనదైన శైలిలో పోరాటం చేసి తెలంగాణ రాష్ట్ర సాధనకు కారకులుగా ఉన్న కల్వకుంట్ల కవిత జన్మదిన సందర్భంగా రానున్న రోజుల్లో 10వ తరగతి పరీక్షలు జరుగుతున్న సందర్భంలో పేద విద్యార్థులకు పరీక్షల నిమిత్తం వారికి ఎగ్జామ్ పాడ్స్ పెన్నులు స్కేలు కంపాక్స్ బాక్స్ లు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని మరియు అందరికీ ఆల్ ద బెస్ట్ చెప్పడం జరిగింది బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు విద్యార్థులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా గత పది సంవత్సరాలు చూసుకున్నారని ఈ సంవత్సరం పదవ తరగతి పరీక్షలు నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడవలసిన బాధ్యత అధికారుల పైన ఉందని, ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత కి జమ్మికుంట పట్టణ బిఆర్ఎస్వి తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఎలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమ్ము నరేష్ జవాజి అనిల్ వేల్పుల శ్రీకాంత్ చింతల కౌశిక్ పాతకాల అజయ ఓల్లాల శ్రీకాంత్ ఎండి రెహమాన్ గడ్డం సంపత్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# హొలీ వేడుకతో కామ దహనం




**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**

**- కామ దహనం అంటే కోరికల దహనం**

భౌతిక కామ వాంఛలన్నీ తగలబెట్టి, ధర్మబద్ధంగా జీవితం గడపాలనే ఉద్దేశ్యంతో కామ దహనం యొక్క పరమార్ధం. మన భారతీయ సాంప్రదాయ, ఆచార వ్యవహారాలలో పండగలు అనేవి ఆయా పర్వదినానికి సంబంధించిన ఒక ప్రత్యేక తిథి, నక్షత్ర రోజులలో నెలల ఆధారంగా వేడుక జరుపుకోవడం జరుగుతుంది.

ప్రతి సంవత్సరం ఇది పునారావృతం అవుతుంది. ఒక ప్రత్యేకమైన పండుగను అదే ప్రత్యేకమైన రోజునాడు ఎందుకు జరుపు కోవాలి అనేది జ్యోతిష ఆధారంగా తెలుస్తుంది.

ప్రస్తుత హొలీ పండగ అనేది ఎప్పుడు, ఎలా జరుపుకోవాలి అనే విషయంలో ధర్మసింధు,నిర్ణయ సింధు మొదలగు ప్రామాణిక గ్రంధాల ఆధారంగా పరిశీలించి కామదహనం అనేది పాల్గుణ మాస, పౌర్ణిమ రోజు చేయాలని నిర్ణయం చేసారు.

అందుకే కాముని పున్నమి అనే పేరు వచ్చింది. ఈ పండగను యావత్ భారత దేశ ప్రజలు అన్ని ప్రాంతలవారు ఆనందంగా జరుపుకుంటారు.

### హొలీ రంగులు చల్లుకోవడంలో ఆంతర్యం..

హిరణ్య కశపుడి చెల్లెలు అయినా హొలిక దుర్గుణాల రూపం. రాక్షస గుణాల హొలిక చనిపోవడం వల్ల ఆమె బాధలనుంచి విముక్తి అయినందుకు సంతోషంగా రంగులు చల్లుకొని తమ ఆనందాన్ని వ్యక్తపరుస్తూ హొలిక మహొత్సవాన్ని జరుపుకోవడం మొదలుపెట్టారు.

ఆనాడు రఘు మహారాజు రాజ్యంలోని ప్రజలు జరుపుకున్నారు.

ఆ హొలిక మహొత్సవం, నాటినుంచి నేటివరకు కొనసాగిస్తున్నారు. ప్రజలు ఒకరిపై మరొకరు రంగులు చల్లుకొని ఆనందోత్సాహాల మధ్య హొలీ సంబరాలను జరుపుకుంటున్నారు.

### పండగ ఔచిత్యం

కాముడి ని పరమేశ్వరుడు భస్మీ పటలం చేయడంలో అంతర్లీనంగా మానవజాతికి ఒక సందేశం కనబడుతుంది. కాముడు ప్రతి మనిషిలోనూ అదృశ్య రూపంలో అంతటా వ్యాపించి ఉంటాడు.ప్రతి మనిషిలో అంతర్లీనంగా దాగి ఉన్న అరిష్వర్గాలైన రాగ, ద్వేష, కామ, క్రోధ, మోహ, మద, మాయ మొదలగు గుణాలను ప్రజ్వరిల్లకుండా అను నిత్యం అదుపు చేసుకుని మనస్సుని అధీనంలో పెట్టుకోవాలని సందేశం కనబడుతుంది.

మనిషిలో కోరికలు గుర్రంలా స్వారీ చేస్తే మనిషి భ్రష్టు పట్టి పోతాడు.

మనిషిలోని రజో,తామస గుణాలను పారదోలి, సాత్విక గుణంతో జీవిస్తే మనిషి జన్మకు సార్ధకత లభిస్తుంది.

### భారతీయ పండగల సాంకేతికత

భారతీయ పండగలన్నీ ఔచిత్యంతో, కాల గమనానికి, గ్రహ గమనానికి సంబంధించినవి.

ఋతువులు మారే,కాలం మారే ఈ సమయంలో శరీరంలో ఉష్ణ ప్రకోపం చెలరేగుతోంది.ఈ ఉష్ణం కోరికలను ప్రకోపిస్తుంది.కోరికలకు కామం పర్యాయ పదంధర్మార్ధ కామ మోక్షాల సాధన మన ధర్మం విశిష్టత.పెళ్ళిలో నూతన దంపతులకు ఇది మంత్రోపదేశం.కామం అంటే శృంగార కోరిక మాత్రమే కాదు.అన్ని కోరికలూ కామం అనే అర్థం లోనే ఉపయోగిస్తాం. ప్రకృతిలోని చెట్లు, పువ్వుల,ఆకుల నుండి రంగులు తయారుచేసుకుని శరీరాన్ని తడిపి, ఈ మాసంలో ఉద్భవించే కోప తాపాలు కోరికలను తగ్గించడమే ఈ పండగ విశిష్టత.అన్ని అనర్ధాలకు కోరికలే కారణమని గౌతమ బుద్ధుడు కూడా సమాజానికి ఎన్నో ఉద్భోధలు చేసాడు.ఆ అసహజ కోరికల దహనమే ఈ పండగ ఔచిత్యం.అందరికీ హొలీ శుభాకాంక్షలు.

## హొలీ పండుగ ప్రశాంతంగా జరుపుకోవాలని పట్టణ సీఐ వరగంటి రవి



**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట మర్చి 13**

జమ్మికుంట ప్రజలకు పట్టణ సిఐ వరగంటి రవి, హొలీ పండుగ సందర్భంగా . జమ్మికుంట పట్టణంలోని మోతుకుల గూడెం చౌరస్తా ఏరియాలో స్థానికులతో మరియు బిర్యానీ పాయింట్ సెంటర్ హొటల్ యజమానులతో జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి మాట్లాడుతూ ముఖ్యంగా యువకులు మద్యం సేవించి రాత్రిపూట హంగామా సృష్టించవద్దని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలిగించవద్దని అన్నారు రాత్రి 10 గంటల వరకు బిర్యాని పాయింట్ మూసివేయాలని హొలీ రోజున వాహనాలపై ఇద్దరి కంటే ఎక్కువ వెళ్లకూడదని రోడ్లపై ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఉండాలని, వాహనాలపై వెళ్లే ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా ఉండాలని ఇబ్బంది కలిగిస్తే నిందితులు ఎంతటి వారైనా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ప్రశాంత వాతావరణంలో వారి వారి ఇంటి వద్ద హొలీ సంబరాలు జరుపుకోవాలని పట్టణ సీఐ వరగంటి రవి ప్రజలకు సూచించారు. మరొకసారి జమ్మికుంట ప్రజలకు హొలీ పండుగ శుభాకాంక్షలు రంజాన్ మాసం శుభాకాంక్షలు

# మంథని జెఎన్టియు కళాశాలను సందర్శించిన జెఎన్టియు హైద్రాబాద్ వైస్ ఛాన్స్ లర్

**కరపత్రంరామగిరి ప్రతినిధి, మార్చ్ 13.**

జెఎన్టియు హైద్రాబాద్ యూనివర్శిటీ వైస్ ఛాన్స్ లర్ టి.కిషన్ కుమార్ రెడ్డి గురువారం మంథని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలలో పర్యటించారు.ఇటీవలనే వి.సి గా పదవి బాధ్యతలు స్వీకరించిన కిషన్ కుమార్ రెడ్డి సతీమణి సుజనతో కలిసి మొట్ట మొదటిసారి మంథని కళాశాలను సందర్శించారు.ప్రిన్సిపాల్ బి విష్ణువర్ధన్ వి.సి దంపతులకు సాదరస్వాగతం పలికారు.కళాశాల ప్రాంగణంలోని సరస్వతి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం మోక్షగుండం విశ్వేశ్వరయ్య క్రీడామైదానంలో ఇటీవల నిర్మించిన బాస్కెట్ బాల్ కోర్టును ప్రారంభించారు.క్రీడా మైదానాన్ని తిలకించి కళాశాల క్రీడా కారులతో మాట్లాడారు.క్రీడా మైదానాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అకడమిక్ బ్లాక్1లో మహిళలకై ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విశ్రాంతి గదిని వి.సి సతీమణితో కలిసి ప్రారంభించారు.ప్రిన్సిపాల్ కళాశాలకు సంబందించిన అనుమతులు,ఫ్యాకల్టీ,ఔట్సోర్సింగ్,విద్యార్థుల సంఖ్య,ల్యాబ్ లు,ప్లేస్మెంట్ వివరాలు వి.సి కి తెలిపారు.అనంతరం సింగరేణికి చెందిన రెస్క్యూ జి.యం కె శ్రీనివాస్ రెడ్డి,ఏరియా వర్క్ షాప్ ఎజిఎం ఎర్రన్న,ఎక్స్ ప్లోరేషన్ డిజిఎం సుభాస్ తో సమావేశం నిర్వహించి పలు విషయాలపై చర్చించారు.పారిశ్రామిక ప్రాంతంలో ఇంజనీరింగ్ కళాశాల ఉన్నందున ఉద్యోగులు బిటెక్,ఎంటెక్ కోర్సులు చేసుకునే విధంగా కోర్సులను ప్రారంభించాలని కోరారు.సెమినార్ హాల్లో కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లు,ఔట్సోర్సింగ్ సిబ్బంది,విద్యార్థులో సమావేశం నిర్వహించి పలు



విషయాలను తెలిపారు.అలాగే వీరి వద్ద నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు.కాంట్రాక్టు అధ్యాపకుల వేతనాలతో పాటు సమస్యలు తీరుస్తానన్నారు. విద్యార్థులకు ప్లేస్మెంట్స్ వచ్చేలా పలు చర్యలు తీసుకుంటానన్నారు.కళాశాల ఆవరణలో విద్యార్థులకు కావాల్సిన సౌకర్యాలు కల్పిస్తామన్నారు.వి.సి దంపతులను కళాశాల యాజమాన్యం గజమాలతో ఘనంగా సత్కరించారు.కార్యక్రమాల్లో ఇంచార్జి లైబ్రేరియన్ రమణ,జూనియర్ అసిస్టెంట్లు,కాంట్రాక్టు అధ్యాపకులు,ఔట్ సోర్సింగ్,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలు

**కరపత్రం రామగిరి ప్రతినిధి,మార్చ్13.**




తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గౌరవ అధ్యక్షురాలు, భారత జాగృతి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు,నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన సందర్భంగా సెంటినరీ కాలనీలో ఆర్జి త్రీ ఏరియా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు.ఈ కార్యక్రమంలో ఏరియా ఉపాధ్యక్షులు నాగేల్లి సాంబయ్య,టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవీందర్,డిప్యూటీ జనరల్ సెక్రటరీ సింగిల్ సంపత్,సెంట్రల్ సెక్రటరీలు ఈసంపల్లి రమేష్,బి శ్రీకాంత్ రావు,ఏ ఎల్ పి పిట్ సెక్రటరీ దాసరి మల్లేష్,నాయకులు అల్లం తిరుపతి,సైన్ల సత్యనారాయణ,బుద్ధి ఉదయ్,హరి ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి












- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు...
- టీఎన్జీవోల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం...

**సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి**

మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల యూనియన్ ఆధ్వర్యంలో గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే అద్భుతాలు సాధించగలరని అన్నారు. ఏ రంగంలో ఉన్న బాధ్యతలు మర్చిపోవద్దని, అందుబాటులో ఉన్న అవకాశాలు సద్వినియోగం చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు. మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని గుర్తు చేశారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం అందుబాటులోకి తెచ్చిందని, క్యాంటీన్ ల నిర్వహణ, యూనిఫాం లు కుట్టే బాధ్యతలను అప్పగించిందని అన్నారు. ప్రభుత్వ తోడ్పాటును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

కాగా, మహిళా ఉద్యోగులు ఇంటి పనులు, ఉద్యోగ విధులను సమన్వయం చేసుకుంటూ ఆరోగ్యాల పట్ల శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. ఈ సందర్భంగా మహిళా ఉద్యోగులను, వివిధ రంగాలలో ప్రముఖంగా సేవలు అందిస్తున్న మహిళలను ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అంకిత్,కిరణ్ కుమార్, జిల్లా సంక్షేమ అధికారిణి రసూల్ బీ,జిల్లా పౌర సంబంధాల అధికారిణి నార్ల పద్మశ్రీ,జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారిణి కృష్ణవేణి,టీఎన్జీవో జిల్లా సంఘం అధ్యక్ష,కార్యదర్శులు సుమన్,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన పోచారం శంభు రెడ్డి



**కరపత్రంంబాన్సువాడ మార్చి 13**



బాన్సువాడ మండలంలోని ఇబ్రహీంపేట్ గ్రామంలో గల కళ్యాణ వెంకటేశ్వర, రుక్మిణి సమేత విఠలేశ్వర, జోడ హనుమాన్ ఆలయాలను పోచారం శంభు రెడ్డి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు దేవిదాస్ తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ అభివృద్ధి పనులను ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనతి కాలంలోనే ఆలయం ప్రసిద్ధి చెందడం ఎంతో అభినందనీయమని, గ్రామస్తులందరూ ఐక్యమత్యంతో ఆలయాన్ని అభివృద్ధి పరుచుకోవడం వల్ల ప్రజల్లో భక్తి భావంతో ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉంటారన్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు పోచారం శంబురెడ్డిని శాలువా జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఉద్దేరా హన్మాండ్లు,మాజీ సర్పంచ్ నారాయణరెడ్డి, నాగులూరి శ్రీనివాస్ గుప్తా, దేవారం నారాయణరెడ్డి, నాగ్లూరి రాజులు గుప్తా,రాజిరెడ్డి, బండి పండరి, సాయిలు యాదవ్, నర్సాపురం విటల్, కల్లేటి లింగం, చందు, అర్జున్, తదితరులు పాల్గొన్నారు.

# డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి.. డిపో మేనేజర్

**కరపత్రం బాన్సువాడ మార్చి 13**




బాన్సువాడ ఆర్టీసీ డిపో పరిధిలోనిఆర్టీసీ ప్రయాణికుల తమ సమస్యలు సలహాలను స్వీకరించేందుకు శుక్రవారం రోజున ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు నిర్వహించే డయల్ యువర్ డిఎం కార్యక్రమం ద్వారా ప్రయాణికులు ఫోన్ చేసి తమ సలహాలు తెలియజేయవచ్చని గురువారం డిపో మేనేజర్ సరితా దేవి తెలిపారు. ప్రయాణికులు 9959226020 ఫోన్ చేసి డయాల్ యువర్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# గ్రామీణ నియోజకవర్గాలలో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లు

- రాష్ట్ర ఉపాధి కల్పన,శిక్షణ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సంజయ్...
- కలెక్టర్లతో జూమ్ మీటింగ్ ద్వారా సమీక్ష...







**సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి**

యువతలో వృత్తి నైపుణ్యాలను పెంపొందించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి కల్పన, శిక్షణ శాఖ ఆధ్వర్యంలో నూతనంగా గ్రామీణ నియోజకవర్గాలలో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లను (ఏటీసీ) ఏర్పాటు చేయాలని సంకల్పించిందని ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సంజయ్ కుమార్ వెల్లడించారు. గురువారం ఆయన జిల్లా కలెక్టర్లతో జూమ్ మీటింగ్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఇప్పటికే రాష్ట్రంలో 70 ఏటీసీ కేంద్రాల నిర్మాణాలు వివిధ దశల్లో కొనసాగుతున్నాయని గుర్తు చేశారు. ఇదే తరహాలో ఐ.టి.ఐ, ఏ.టీ.సీ సెంటర్లు లేని ప్రతి గ్రామీణ ప్రాంత అసెంబ్లీ సెగ్మెంట్ లో కనీసం ఒకటి చొప్పున అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఏటీసీ సెంటర్ల నిర్మాణానికి అనువైన ప్రదేశం, స్థలాన్ని గుర్తిస్తూ సమగ్ర వివరాలతో కూడిన నివేదికలను త్వరితగతిన సమర్పించాలని కలెక్టర్లకు సూచించారు. రాష్ట్రంలో సుమారు 45 ఏటీసీ కేంద్రాలను గ్రామీణ ప్రాంత నియోజకవర్గాలలో నెలకొల్పాలని ప్రభుత్వం నిర్దేశించిందని అన్నారు. రోడ్డు, రవాణా వసతితో పాటు సమీపంలో పరిశ్రమలు ఉన్న స్థలాలను ఎంపిక చేస్తే ఏటీసీ కేంద్రాలలో విద్యార్థులు ప్రవేశాలు పొందేందుకు, ఇన్ స్ట్రక్టర్లు సులువుగా రాకపోకలు సాగించేందుకు వీలుంటుందని సూచించారు. అంతేకాకుండా స్థానిక పరిశ్రమలకు చేరువలో ఏటీసీలను ఏర్పాటు చేసినట్లయితే,సంబంధిత పారిశ్రామిక అంశాలతో కూడిన ట్రేడ్లలో యువతకు శిక్షణ అందించేలా ప్రణాళికలు చేపట్టవచ్చని అన్నారు.తద్వారా శిక్షణ పూర్తి చేసుకున్న వెంటనే యువతకు స్థానిక పరిశ్రమలలో ఉపాధి అవకాశాలు లభించేందుకు దోహదపడినట్లు అవుతుందన్నారు.ఈ అంశాలను పరిగణలోకి తీసుకుంటూ అనువైన ప్రదేశాలలో అందుబాటులో ఉన్న స్థలాల వివరాలతో కూడిన నివేదికలను వెంటనే పంపాలని ప్రిన్సిపల్ సెక్రెటరీ సూచించారు.కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ,జిల్లాలోని ఆర్మూర్, నిజామాబాద్ రూరల్ అసెంబ్లీ నియోజకవర్గాలలో ఏ.టీ.సీ కేంద్రాల ఏర్పాటుకు అందుబాటులో ఉన్న స్థలాలను గుర్తించి పూర్తి వివరాలతో కూడిన నివేదికను సోమవారం లోపు పంపిస్తామని తెలిపారు.జిల్లాలో వ్యవసాయ ఆధారిత,విత్తన శుద్ధి పరిశ్రమలకు అనుగుణంగా ఏటీసీ కేంద్రాలలో కోర్సులను ప్రవేశపెట్టేందుకు అవకాశం ఉంటుందని అన్నారు.జూమ్ మీటింగ్ లో సంబంధిత శాఖల అధికారులు,ఐ.టి.ఐ కళాశాల ప్రిన్సిపల్స్ పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరాలోఎలాంటి అంతరాయం కలగకుండా చూడాలి... జిల్లా అధికారి శ్రవణ్ కుమార్



**కరపత్రం బాన్సువాడ మార్చి 13**



బాన్సువాడ డివిజన్ పరిధిలో విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు ఎలాంటి అవాంతరాలు లేకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని జిల్లా విద్యుత్ అధికారి శ్రావణ్ కుమార్ అన్నారు. గురువారం బీర్కూర్, నసురుల్లాబాద్ మండల కేంద్రాల్లోని విద్యుత్ ఉప కేంద్రాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించి విద్యుత్ సిబ్బందికి పలు సూచనలు తెలియజేశారు. వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ ను అందించేందుకు కృషి చేయాలని, విద్యుత్ సరఫరా లో ఎలాంటి అవాంతరాలు కలగకుండా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఈ గంగాధర్, సబ్ ఇంజనీర్ రంజిత్ కుమార్, ఏఈలు విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జవహర్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి ప్రపంచ రికార్డు! ప్లాంక్‌లో అద్భుత విజయం!

**కరుణాకర్ మల్లిగారి,కరపత్రం ప్రతినిధి**




జవహర్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి గంగుల త్రిశాంక్ అద్భుతమైన ప్రతిభను కనబరిచి, "హై రేంజ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్" లో స్థానం సంపాదించాడు. రణవీర్ తైక్వాండో అకాడమీ మాస్టర్ రమేష్ గారి ఉచిత శిక్షణలో త్రిశాంక్ ఒక నిమిషం పాటు ప్లాంక్ చేసి ఈ ఘనత సాధించాడు. అలాగే వైష్ణవి, గీతిక అనే విద్యార్థులు ఎల్లో, ఎల్లో వన్ బెల్ట్ లను సాధించారు.ప్రధానోపాధ్యాయులు MD అజమోహినుద్దీన్ గారి చేతుల మీదుగా విద్యార్థులు సర్టిఫికెట్లు అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు గారు విద్యార్థులను, మాస్టర్ రమేష్ గారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు రాజేంద్ర మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.ప్రధానోపాధ్యాయులు MD అజమోహినుద్దీన్ గారి మాటల్లో: "మా విద్యార్థి త్రిశాంక్ ఈ అద్భుతమైన విజయం సాధించడం మా పాఠశాలకు గర్వకారణం. విద్యార్థి అంకితభావం, రణవీర్ తైక్వాండో అకాడమీ మాస్టర్ రమేష్ గారి ఉచిత శిక్షణ వల్లే ఇది సాధ్యమైంది. మాస్టర్ రమేష్ గారు విద్యార్థులకు ఉచితంగా శిక్షణ ఇవ్వడం చాలా గొప్ప విషయం. ఆయన నిబద్ధతకు నా అభినందనలు. వైష్ణవి, గీతిక ఎల్లో, ఎల్లో వన్ బెల్ట్ సాధించడం కూడా గొప్ప విజయం. మా పాఠశాలలో విద్యార్థులకు చదువుతో పాటు శారీరక దృఢత్వం, మానసిక స్థైర్యం పెంపొందించేందుకు కృషి చేస్తున్నాం. భవిష్యత్తులో కూడా మా విద్యార్థులు ఇలాంటి విజయాలు సాధించాలని కోరుకుంటున్నాను."

రణవీర్ తైక్వాండో అకాడమీ మాస్టర్ రమేష్ గారి మాటల్లో: "విద్యార్థి త్రిశాంక్ పట్టుదల, శ్రద్ధ నన్ను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అలాగే వైష్ణవి, గీతిక కూడా అంకితభావంతో సాధన చేసారు. వారు నా శిక్షణను శ్రద్ధగా అనుసరించి ఈ ఘనత సాధించారు. వారి భవిష్యత్తుకు నా శుభాకాంక్షలు. ఇలాంటి విజయాలు సాధించడం ద్వారా విద్యార్థులు తమలోని దాగి ఉన్న సామర్థ్యాన్ని గుర్తించగలరు. వారికి సరైన శిక్షణ ఇస్తే వారు ఏదైనా సాధించగలరు. అలాగే,మాస్టర్ రమేష్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కోసం ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండి 7 గంటల వరకు ZPHS పాఠశాల మైదానంలో ఉచిత టైక్వాండో శిక్షణను ప్రారంభించారు. ఆసక్తి గలవారు 8885551847 నంబర్‌ను సంప్రదించవచ్చు."విద్యార్థులు సాధించిన ఈ ఘనత పాఠశాలకే కాకుండా జవహర్ నగర్ ప్రాంతానికే గర్వకారణం. విద్యార్థులను, మాస్టర్ రమేష్ గారిని పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు అభినందించారు.

# మట్కా నిర్వాహకునికి జైలు శిక్ష...

**కరపత్రం బోధన్ మార్చి 13..**

బోధన్ పట్టణంలో మట్కా నిర్వహిస్తున్న వ్యక్తి కి జైలు శిక్ష ఖరారైనట్లు పట్టణ ఎస్.హెచ్.ఓ.వెంకటనారాయణ పేర్కొన్నారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం బోధన్ పట్టణంలో మట్కా నిర్వహిస్తున్న జమీల్ ఖాన్ అనే వ్యక్తి పై కేసు నమోదు చేసి గురువారం పట్టణంలోని న్యాయస్థాన సముదాయ భవనంలో సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచడం జరిగిందన్నారు. విచారించిన న్యాయమూర్తి నిందితునికి రెండు రోజుల జైలు శిక్షతో పాటు 1000 రూపాయల జరినామా విధించినట్లు ఎస్.హెచ్.ఓ. తెలిపారు. అలాగే బోధన్ బైపాస్ రోడ్డు ప్రక్కన బహిరంగంగా మద్యం సేవిస్తున్న వ్యక్తికి న్యాయమూర్తి ఒక రోజు జైలు శిక్ష విధించినట్లు ఆయన పేర్కొన్నారు.